ప్రత్యక్ష సాక్షి
RNI No.APTEL/2011/38267
తెలుగు దినపత్రిక

## సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు

ప్రత్యక్ష సాక్షి జగిత్యాల

తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా తెలంగాణ ఉద్యమ నేతలు సామాజిక సమరసత వేదిక జగిత్యాల పట్టణ అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాసచారి, సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దశాబ్ద కాలం పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడు కోవాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల పురుషోత్తం, ఇనుగుర్తి నాగభూషణం, గడ్డం రమేష్, గంగాధర్, కొలగాని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 15 సంచిక : 286 బుధవారం 03-06-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

# లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూడాలన్న నా కల నేడు నెరవేరింది..ఎమ్మెల్యే నాయిని

## అర్హతే కొలమానం.. ఇళ్ల పంపిణీలో రాజకీయం లేదు: మంత్రి పొంగులేటి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శాయంపేటలో నిర్మించిన ఇందిరమ్మ రెండు పడకల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం మంగళవారం కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొత్తం 507 రెండు పడకల ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లక్కీ డ్రా విధానం ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు చేశారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ప్రజాప్రతి నిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాయంపేటలోని రెండు పడకల ఇళ్ల సముదాయాన్ని సందర్శిం చి లబ్ధిదారుల ఇళ్లను ప్రారం భించారు. నిర్మాణాల నాణ్యత, మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నాను. ఇల్లు కోసం ఆశగా ఎదురు చూసిన కుటుంబాల కళ్లలో ఆనందం చూడాలన్న నా కోరిక నేడు నెరవేరింది. నిరాశ్రయ కుటుంబాలకు సొంత గూడు అందించడం కంటే గొప్ప సంతృప్తి ఇంకొకటి లేదు అని అన్నారు. శాయంపేటలో నిర్మించిన ఇళ్ల స్థలాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కుటుంబాలకు కేటాయించిందని, అనంతరం ఆ స్థలాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు ఇళ్లను అందించడం ద్వారా వారి హక్కులను పరిరక్షించినట్ల య్యిందన్నారు.

భద్రకాళి మడ అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన కుటుం బాలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు, ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అలాగే వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పోతన నగర్ భూ నిర్వాసి తులకు సైతం పరిహారంగా ఇళ్లను కేటాయించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో దాదాపు 23 వేల మంది అర్హులైన గృహ రహితులు ఉన్నప్పటికీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో అత్యంత అర్హులను గుర్తించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పారదర్శకంగా ఎంపిక చేశారని వివరించారు. గతంలో ఇళ్ల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసిన అనేక కుటుంబాలకు నేడు న్యాయం జరిగిందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ పూర్తిగా పట్టణ ప్రాంతం కావడంతో ఇంటి స్థలాల కొరత పెద్ద సవాలుగా మారిందన్నారు. ఇంటి స్థలం లేకపోవడం వల్ల అనేక మంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేకపోతున్నారని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి సహకా రంతో ఇప్పటికే మొదటి, రెండో దశల గృహ నిర్మాణ కార్యక్ర మాలను ముందుకు తీసుకెళ్తు న్నామని, నగరంలో తగిన స్థలాలను గుర్తించి త్వరలోనే మూడో దశ రెండు పడకల ఇళ్ల నిర్మాణా లకు శ్రీకారం చుడనున్నట్లు ప్రకటించారు. నగరంలోని ప్రతి నిరాశ్రయ కుటుంబానికి దశలవారీగా గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ విషయంలో ఎక్కడా రాజకీ యాలు చేయడం లేదని, అర్హతే ఏకైక ప్రమాణమని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఎవరైనా ఇళ్ల పేరుతో డబ్బులు అడిగినా, తీసుకు న్నా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. గతంలో కేటాయించిన ఇళ్లను కొందరు విక్రయించేందుకు ప్రయత్నిస్తు న్నట్లు సమాచారం ఉందని, అలాంటి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నా మని తెలిపారు. పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు. గృహం అనేది ప్రతి కుటుంబానికి ప్రాథమిక అవసరమని, అర్హులైన ప్రతి పేద కుటుంబా నికి సొంత ఇంటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధి కంగా నిధులు కేటాయిస్తున్నా మని, రహదారులు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో భారీగా అభివృద్ధి పనులు కొనసాగుతు న్నాయని మంత్రి వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ పథకాల నుంచి దూరం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం సందర్భంగా ఇళ్ల కేటాయింపు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా అద్దె ఇళ్లలో జీవిస్తున్న తమకు సొంత గూడు లభించ డం జీవితంలో మరిచిపోలేని రోజుగా అభివర్ణించారు.

# డీసీసీ భవన్‌లో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన పతాకావిష్కరణ, సీనియర్ నాయకులకు ఘన సన్మానం

## ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

హనుమకొండ డీసీసీ అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన డీసీసీ భవనంలో తెలంగాణ రాష్ట్ర 13వ అవతర ణ దినోత్సవ వేడుకలు అత్యం త వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్.నాగ రాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మరియు పిసిసి సభ్యులు, ముఖ్య అతిథులుగా విచ్చేసి పతాకావిష్కరణ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన సీనియర్ సిటిజెన్స్, కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. సన్మానం పొందిన వారిలో ప్రముఖ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రావుల నరసింహ రెడ్డి,తక్కళ్ళపల్లి అశోక్ రావు, గొట్టిముక్కుల రత్నాకర్ రెడ్డి, హనుమకొండ రాజేందర్, మహమూద్ అలీ, చిదిరాల సుధాకర్ రెడ్డి, నల్ల తీగల ఎల్లయ్య ఉన్నారు. ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రతినిధులు,వివిధ నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు,పి ఎ సి ఎస్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నియోజ కవర్గాల ముఖ్య నాయకులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కెసిఆర్‌ను తిరిగి తెలంగాణకు ముఖ్యమంత్రి చేస్తాం : మాజీ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం






సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ రాష్ట్రానికి తిరిగి కెసిఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసి తీరుతామని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భం గా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. 60 ఏండ్ల తెలంగాణ కల నిజం అయిన రోజు. త్యాగాలు, పోరాటాల ద్వారా తెలంగాణ ను సాధించిన మహానాయకు డు పోరాట యోధుడు కేసీఆర్. కేసీఆర్ 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి మహాత్మ గాంధీ చూపిన శాంతి మార్గంలో తెలంగాణను సాధించారు.. 10 ఏండ్ల పాలనలో తెలంగాణ ను అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ 1గా నిలిపారు. దేశం లోని అన్ని పార్టీలను ఒప్పించి తెలంగాణ సాధించిన గొప్ప నేత కేసీఆర్. 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణలో కాళేశ్వరం వంటి ప్రపంచం లోనే గొప్ప సాగు నీటి ప్రాజెక్టు కట్టారు. నీళ్లు నిధులు నియామ కాల కోసం జరిగిన పోరు. 10 ఏండ్ల పాలనలో ఉద్యమ ఆకాంక్షలు అన్ని నెరవేరాయి. కాంగ్రెస్ ఎన్నికల్లో 6 గ్యారం టీలు,420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి ఎన్నిక ల్లో గెలిచింది. రెండున్న రేళ్ళలో తెలంగాణలో అన్ని వర్గాలు మోసపోయి ఇబ్బంది పడుతు న్నాయి. ఈ రోజు ప్రతిజ్ఞ చేశాం. తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ఎదురిస్తాం ప్రజల పక్షాన పోరాడుతాం. కేసీఆర్ ని తెలంగాణకు మళ్ళీ ముఖ్య మంత్రి చేసి తీరుతాం. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా మొదట తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి,తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు అనం తరం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ చిత్రపటానికి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదనంతరం జాతీయ జెండాను ఆవిష్కరిం చి జాతీయ గీతాన్ని ఆలాపిం చారు, భారత రాష్ట్ర సమితి పార్టీ జెండాను ఎగరవేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలాపించారు.

# ఆ గుమస్తా రూటే సపరేటు

## అనంత ఆర్ వో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు ఆగవా..




(అనంతపురం ప్రత్యక్ష సాక్షి ప్రతినిధి )

అనంతపురం రామ్ నగర్ లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి అందులో పని చేస్తున్న ఓ గుమస్తా ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి అందిన కాడికి దోచుకుంటూ అక్రమాస్తులు కూడబెడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం ఆమె పనిచేసిన ప్రాంతాలైన హిందూపురం పెనుగొండ బుక్కపట్నం తదితర ప్రాంతాల్లో ఆమె ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సమయాల్లో కూడా ఆమెపై పలువురు అవినీతి ఆరోపణలు చేసినా కూడా వాటిని లెక్కచేయకుండా ఉన్నతాధికారులను తమదైన శైలిలో మేనేజ్ చేసుకుంటూ పబ్బం గ డుపుతూ ఉంది ప్రస్తుతం రామ్ నగర్ లోని ఆర్వో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్చార్జి సబ్ రిజిస్టర్ రెండు మరియు రికార్డ్ రూమ్ ఇన్చార్జిగా కూడా విధులను చేసుకుంటూ రెండుచేతుల బాగానే వెనుకేసుకుంటున్నట్లు పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఈమె పై గతంలో పలు పత్రికల్లో అవినీతిని ఎండగడుతూ కథనాలు రాగ వాటిని ఏ మాత్రం కేర్ చేయలేదని సమాచారం రికార్డులు భద్రత గాలికొదిలేసి డబ్బే పరామవాదిగా సాయంత్రానికి దాదాపు 50 వేల నుండి లక్ష దాక ఇంటికి పట్టుకెలుతుందని పలువురు చెవులు కోరకుంటున్నారు. జాయింట్ 2 సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహించ సమయంలో నాకు ఇంత ఇస్తేనే డాక్యుమెంటును రిజిస్టర్ చేస్తా లేకుంటే చేయను అని క్రయవిక్రయదారులకు తెగేసి చెబుతుందంట ఈ వ్యవహారం ఆ నోట ఈ నోట చివరికి మీడియా వారందరికీ తెలిసిపోయిందని వినికిడి ఈ గుమస్తా పై విచారణ చేయాల్సిన ఉన్నదా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు తెలియలేక పోతుంది ఈ వ్యవహారంపై ఏసీబీ వంటి నిఘా వర్గాలు ఈ గుమస్తా చేస్తున్న అవినీతి అక్రమ వస్తువులపై నిగావుంచి చర్యలు తీసుకుంటారని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినదని మరియు ప్రజలందరికీ వనరులు అందుబాటులో ఉ ంటున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ు కాలేజెస్ వారి ఆధ్వర్యంలో మంగళ వారం ఏర్పాటు చేసిన తెలం గాణ రాష్ట్ర అవతరణ దినో త్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ప్రారంభానికి ముందు ఆయన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరవీరుల మరియు తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరుల త్యాగ ఫలితమేని మరియు పలువురి పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రం 2014లో సాధ్యమైనదని మరియు మన దేశంలోని 29 రాష్ట్రంగా పరిగణించడం జరిగిందని వారు చెప్పారు. వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర గేయాలను ఆలపించారు. వేడుకలలో భాగంగా పలువురు ఉపాధ్యాయులు నృత్యాలు చేసి ఆలోచింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

4లో

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన.. మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# ఎంపీ వంశీకృష్ణ ను కలిసిన నీరటి శంకర్

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసల గ్రామానికి చెందిన నీరటి శంకర్ తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇటీవల నియామకమైన సందర్భంగా మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ని నీరటి శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# పోతంగల్ మండల పరిధిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో సందీప్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ ఎంపీపీ గంధపు పవన్ మాజీ ఎంపీ టీ సీ కేశవ్ వీరేశం పోతంగల్ గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య హనుమంతు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ..



**ప్రత్యక్ష సాక్షిహొమెట్ పల్లిహొటౌన్హొప్రతినిధి**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం మెట్ పల్లి పురపాలక సంఘ కార్యాలయంలోహొచైర్ పర్సన్హొహొమైలారపు లింబాద్రిహొహొజాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ మైలారపు లింబాద్రిహొహొమున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మున్సిపల్ కౌన్సిలర్స్హొహొకో ఆప్షన్ మెంబర్స్ మరియు పుర ప్రముఖులు పట్టణ ప్రజలు కార్మికులు ఆఫీస్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..





**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం సుల్తానాబాద్ లో వైభవంగా జరిగాయి, స్థానిక కోర్టులో పెద్దపల్లి జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ భవాని జాతీయ జెండా ఆవిష్కరించారు, ఇందులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వోడ్నాల రవీందర్, అడ్వకేట్లు పాల్గొన్నారు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బషీరుద్దీన్, పోలీస్ స్టేషన్లో సీఐ రంజిత్ రావ్, ఎస్సై చంద్ర ప్రకాష్ , ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ బిరుదు రాధాకృష్ణ , వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు తోపాటు పలుచోట్ల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు, అలాగే సుల్తానాబాద్ మండలంలోని గ్రామాల్లోనూ ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు,

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో..** సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధ్యక్షులు పారుపల్లి గుణపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ తాటిపల్లి రాజలింగం ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు...

# సుద్దాలలో వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు..



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామ ఆటో స్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ జెండా గద్దె వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపత్ యాదవ్,వార్డు సబ్బులు ముత్యాల శ్రీనివాస్,టి.అనిల్,ఒజ్జ శ్రీనివాస్,వి.శ్రీనివాస్ రావు,ఎన్. పోషాలు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రాజలింగు..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎందరో అమరవీరుల త్యాగాలు, పోరాటాలు ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఆవిర్భవించిందని రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం పారిశుద్ధ్య రంగాలలో విశేష పురోగతి సాధించిందని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని,అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. తెలంగాణ చరిత్రను తెలుసుకుని రాష్ట్ర అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ తల్లి, అమరవీరులకు నివాళులర్పిస్తూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, అధికారులు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మోడల్ ప్రవేశల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## ఫిల్టర్ బెడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుండి 6గురు విద్యార్థులు ఎంపిక




**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి పట్టణంలో ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పిఎంశ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 6గురు విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించి, మోడల్ పాఠశాలలో సీట్లు కైవసం చేసుకున్నారు. మోడల్ పాఠశాలలో 6 నుండి 12 తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా,నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు.ఎంతో శ్రమకోర్చి, కష్టపడి సీట్లు సంపాదించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస చారి మాట్లాడుతూ, ఈ విజయానికి అహర్నిశలు తోడ్పాటు అందించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో వేల రూపాయలు వెచ్చించి, విద్యార్థులకు చదువుపించడంతో పాటు మోడల్ పాఠశాలలో సీట్లు సంపాదించడం కోసం ప్రైవేట్ సెంటర్ లను ఆశ్రయించి, ధనాన్ని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై విద్యార్థుల తల్లిదండ్రులు ధారపోస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, విద్యను అందించడుతో పాఠశాలకు చెందిన 6 గురు విద్యార్థులు మోడల్ పాఠశాలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్య శ్రీనివాస వారి, ఉపాధ్యాయులు జనగామ ఉమాదేవి, భీంపుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, చింతకింది లలిత, గుడివెనక రవి, రమ్మ, మంజుల పాఠశాల ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు..



**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలపై ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ మరియు ఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం మండలంలోని విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా దుకాణాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు మరియు అమ్మకాల రికార్డులు, నిల్వల వివరాలు మరియు బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. రైతులకు విక్రయించే ప్రతి ఉత్పత్తికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులను మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు. అలాగే నకిలీ, నాసిరకం లేదా అనుమతి లేని వ్యవసాయ ఉత్పాదనల విక్రయానికి పాల్పడినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదనలను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ తనిఖీలలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీపీ వర్కర్ కుటుంబానికి అండగా సర్పంచ్, కార్యదర్శి రూ 5 వేల రూపాయలు, క్వింటాల్ బియ్యం అందజేత



**మల్లార్, ప్రత్యక్ష సాక్షి**

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికుడు ఇందారపు చిన్న రాజయ్య సోమవారం వడదెబ్బతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. కాగ మంగళవారం తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి, జీపీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సర్పంచ్ తన వ్యక్తిగతంగా రూ 5,000 నగదు అందజేయగా కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి క్వింటాల్ బియ్యం, నిత్యవసర సరుకులను అందజేసి అండగా నిలిచి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, ఇందారపు సారయ్య, తిర్రి అశోక్, కామ బాబు, పమ్మిడి నిరంజన్ రావు, చల్ల మహేందర్, కారోబార్ హజ్మత్ అలీ, పైడాకుల సమ్మయ్య, కొత్త గొల్ల రాజయ్య, మేనం రాకేష్, రామిడి శ్రీనివాస్, చోటే, గాండ్ల రమేష్, తమ్మిశెట్టి లింగమయ్య, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన రెవెన్యూ డివిజన్ అధికారి కె. మహేశ్వర్ సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం..



**(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)**

గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెవెన్యూ శాఖలో కీలక బాధ్యత స్వీకరించి అందరి మన్నలను పొందినారు పదవి విరమణ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్ లు కలిసి సన్మానం చేయడం జరిగింది.కరీంనగర్ లో మొదట లెక్చరర్ గా తరువాత ఎమ్మార్వో గా పని చేసే సమయంలో చాలామంది పేదవాళ్లకు ఇళ్ల పట్టాలు ఇందిరమ్మ ఇళ్లకు స్థలాలు కేటాయింపు రేషన్ కార్డులు ప్రభుత్వ భూములను కాపాడడంలో కీలక పాత్ర వహించినారు ఉద్యోగరీత్యా ఏ ఒక్కరు కూడా ఇబ్బంది చేయలేదు. పేదవాళ్లందరికి కూడా సహాయం చేసే మహోన్నత వ్యక్తి , కొత్తపల్లి రైల్వే జంక్షన్ కు సంబంధించి భూ సేకరణ చేసేదానిలో కీలకపాత్ర వహించి కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇచ్చే విషయంలో ముందుండి త్వరగా వారికి నష్టపరిహారం ఇప్పించారు ఇలా చాలామందికి అనేక రకాలుగా సేవలు చేయడం లో తనదైన శైలిలో ప్రతిభను చాటుకున్న మహోన్నత వ్యక్తి మా గురువర్యులు అని వారు తెలిపారు.

# బ్లాక్ బెల్ట్ డిప్లొమా సాధించిన కరాటే విద్యార్థులు..




**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ పరీక్షలో జగిత్యాల జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెరిట్ అవార్డు బంగారు పథకాలు రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ చేతుల మీదుగా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు హరిప్రీత్, హృషికేష్ లకు శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లొమా ప్రశంసా పత్రాన్ని, మెరిట్ విభాగంలో బంగారు పథకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు శారీరిక, మానసిక, వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థుల ఎదుగుదలకు కరాటే ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు మల్యాల రాజు, పవన్ కల్యాణ్, నవీన్, విశ్వతేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నడి నెత్తున ప్రమాదం..



**ప్రత్యక్ష సాక్షి, అచ్చంపేట**

ఉప్పునుంతల మండలం మండలం కంసానిపల్లి గ్రామంలో గత 12 రోజుల క్రితం వీచిన ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. గ్రామంలోని రచ్చకట్ట వద్ద ఉన్న వేప చెట్టు కొమ్మలు విరిగి చెట్టు పైనే ప్రమాదకరంగా ఉన్నాయి. వాటిని తొలగించడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారు. అటుగా పదుల సంఖ్యలో ప్రజలు వెళ్తుంటారు. ప్రమాదవశాత్తు ఎవరికైనా పడితే పెద్ద ప్రమాదమే జరుగుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు వెంటనే ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వ్యవసాయ అధికారిని ఏ ఈ ఓ సుప్రియ బదిలీ అదే స్థానంలో అరుణ్ నియామకం







**యాదవ రావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల వ్యవసాయ అధికారిని కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి అనేకమంది రైతుల హృదయాలలో మంచి పేరు సంపాదించి అనేక రకాల సలహాలు సూచనలు అందిస్తూ అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు మంచి మంచి సలహాలు సూచనలు చెబుతూ రైతులతో ప్రేమానురాగాలతో వ్యవసాయానికి సంబంధించి అవగాహన చెబుతూ రైతుల పట్ల మంచి అనుభవాన్ని పంచి గొప్ప అధికారినిగా పేరు సంపాదించి ఈరోజు పోతంగల్ మండలం నుండి బదిలీ అయిపోవడం మాకెంతో బాధాకరంగా ఉంది అని రైతులు వాపోయారు ఈ సందర్భంగా సుప్రియ పలు గ్రామస్తులు శాలువాతో సత్కరించారు అదే స్థానంలో నూతనంగా పోతంగల్ మండల వ్యవసాయ అధికారిగా అరుణ్ బాధ్యతలు స్వీకరించారు ఆయనకు కూడా శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల ఏవో నిషిత హెగ్డోలీ ఏ ఓ శంకర్ హంగర్గా సర్పంచ్ ఉదయ్ భాస్కర్ ఉప సర్పంచ్ దుర్కి గోపాల్ గ్రామస్తులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## అమరుల త్యాగాల ఫలితమే స్వరాష్ట్రం.. తెలంగాణ ఉద్యమ కారులు



**మల్హార్, ప్రత్యక్ష సాక్షి**

మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్లలోని హనుమాన్ జంక్షన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య మాట్లాడారు. దశాబ్దాల పోరాటాలు, అమరుల ఆత్మబలిదానాలు, కవులు-కళాకారుల శ్రమ వల్లనే తెలంగాణ సిద్ధించిందని వారు కొనియాడారు. అయితే, గత పాలకులు ఉద్యమకారులను విస్మరించి, తెలంగాణ కేవలం ఒక్కరి వల్లే వచ్చిందంటూ అహంకారంతో అమరులను అవమానించారని, అందుకే ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్, బడితల వెంకటస్వామి, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, బండారి యశోద, గడ్డం సమ్మక్క మీనుగు నాగేష్, ఆకుల రాజేశం, ఆకుల సదానందం, బండారి శంకరయ్య, రేకుంట గోవర్ధన్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల స్వప్నాన్ని నెరవేర్చిన : బిఎస్పి



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మంచిర్యాల్ ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన మాయావతి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో బహుజన సమాజ్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. ముఖ్యమంత్రి బహెన్ కుమారి మాయావతి తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భాగంగా పార్లమెంట్, రాజ్యసభలలో 21 మంది పార్లమెంట్ సభ్యులు,18మంది రాజ్యసభ సభ్యులు తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చారన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే పరి పాలన సౌలభ్యం ప్రజాభివృద్ధి సాధ్యమని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని రాజ్యాంగాన్ని తన మేనిఫెస్టో గా మలుచుకున్న బహుజన్ సమాజ్ పార్టీతోనే తెలంగాణ బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ళ మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు బండారు రాజ్ కుమార్, చెన్నూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య లు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ప్రాణాలకు తెగించి పోరాడారు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించి తెలంగాణ తల్లికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితం...నేడు వారి త్యాగాన్ని భావితరాలకు తెలియజేసే బాధ్యత మనపై ఉందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ , పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కృష్ణారెడ్డి ,సంతోష్ ,సీనియర్ నాయకులు తులసి రావు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సకలజనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం : బండి రమేష్



**ఎమ్. లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్ పల్లి )**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమసమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బోయినపల్లి బాలానగర్ మూసాపేట అల్లాపూర్ లలో ఆయన ముఖ్యఅతిథిగా పార్టీ పతాకాన్ని ఎగరవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకలజనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచుకోవడం దాచుకోవటం తరహాలో పాలన సాగిందని రమేష్ ధ్వజమెత్తారు .సంక్షేమ ఫలాలు అందరికీ అందాలని అభివృద్ధి సంక్షేమమే ప్రధాన అజెండాగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక గ్రూపుల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ఉద్దేశంతో పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు బస్సుల కేటాయింపు చేస్తున్నామన్నారు .ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. సన్న బియ్యం ఇవ్వడం ద్వారా నాణ్యమైన ఆహారం అందజేస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ చేసామని బోనస్ ఇచ్చామని అన్నారు. విదేశీ పెట్టుబడులు తేవడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ౦ఎ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్ ఉద్యోగుల సంఘులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలో గల రంగసాయిపేటలోని రిటైర్ ఉద్యోగుల సంఘ భవనం ముందు ఏర్పాటుచేసిన 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయం ముందు జండా ఆవిష్కరణ పాకనాటి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో జరిగింది. జెండా ఆవిష్కరణ ముందు సంఘం కార్యదర్శి ఎలుగు దుర్గేష్ టెంకాయ కొట్టడం జరిగింది

ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల పరపతి సంఘం అధ్యక్షులు శెంకెషి యాదగిరి కార్యదర్శి గుండు శ్రీరాంగం కోశాధికారి జక్కం దామోదర్ హాజరు అయినారు, ఇంకా ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ గౌరవ సంఘ పెద్దలు పాకాల వెంకటస్వామి, కుమ్మరి మల్లేశం, బజ్జూరి మధుసూదన్, చీకటి పెద్ద సమ్మయ్య, చిన్న సమ్మయ్య, రుద్రోజు వీర నారాయణ, గజే సుధాకర్ రావు, గాదె లక్ష్మి నారాయణ, ఆకుల శాంత్తయ్య గౌడ్, బైరి విద్యాసాగర్, కర్రే కొమురయ్య హాజరు అయినారుఅంతే కాకుండా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున హాజరు అయినారు. ఈ సందర్భంగా పి ఆర్ సి అమలు చేయాలని డి ఏ లు విడుదల చేయాలని ఈ హెచ్ ఎస్ పథకము జూన్ 2 తర్వాత అమలు అవుతున్న సందర్భంగా ఆదిర్కా పరమైన డిడక్షన్స్ జూన్ నెల వేతనం నుండి అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయండి అయినది.

**42వ డివిజన్లో..** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ నగరంలో గల 42వ డివిజన్లో కొంతం మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, డివిజన్ అధ్యక్షులు మరియు ఇన్ఛార్జ్లు అందరూ కలిసికట్టుగా పాల్గొని ఈ సందర్భంగా కొంతం మోహన్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటాన్ని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ.. ఇలా అందరూ కలిసి వేడుకలు జరుపుకోవడం ఐక్యతకు చక్కని నిదర్శనం. అని వారు తెలిపారు



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన.. మంత్రి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు హన్మకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం అత్యం త వైభవంగా, నిర్వహించ బడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఉ పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమల వుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరిస్తూ మంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, ప్రజాప్రతిని ధులు, వివిధ శాఖల అధికా రులు, నగర ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం..** ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించి వారి సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు..** విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాకారులు, విద్యార్థులు తమ ప్రతిభతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించిన శాఖల ప్రదర్శనలు..** జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేశారు. డీఆర్‌డీఏ, మెప్మా, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, టీజీఎస్‌సీఏ, గృహ నిర్మాణ శాఖ, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖల స్టాళ్లను మంత్రి సందర్శించి శాఖల కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు కూడా ప్రదర్శనలను పరిశీలించారు.

**ప్రతిభకు ప్రశంసలు..** ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి తెలంగాణ పోలీసు సేవా పతకాలను, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేసి అభినందించారు. ఇదే సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ శ్రీ రవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అదాలత్ సర్కిల్‌లో గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తదితరులు పూలమా లలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాల పునాదులపై సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ప్రతి పౌరుడిలో ఆత్మగౌరవాన్ని, బాధ్యతను పెంపొందించే సందర్భంగా నిలవాలని, రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాలు గనులు డిపార్ట్మెంట్లలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్ పర్సన్ సంధ్యారాణి రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలోని జెండాను మందమర్రి జిఎం రాధాకృష్ణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వోడ్నాల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చైర్ పర్సన్ సంధ్యారాణి జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ జెండాకు వందనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అమరవీరుల త్యాగాల నిస్మరిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా ఆత్మగౌరవం సమానత్వం అభివృద్ధి సాధనకు కృషి చేయాలని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రగతికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత కౌన్సిలర్లు వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన వరంగల్ పోలీస్ కమిషనర్.. సన్ ప్రీత్ సింగ్..

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ సాధనకై తమ త్యాగాలు చేసిన తెలంగాణ అమరవీరులకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా నివాళులర్పిం చారు. మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ హనుమ కొండ అదాలత్ సెంటర్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం చేరుకొని స్తూపం వద్ద వద్ద పూలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను మరువద్దని, వారి ఆశయ సాధనకై మనమందరం కలిసి పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# చిర్రకుంటలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ రామటంకి శ్రీలత తిరుపతి..

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పూర్తి అయిన ఇళ్లను గ్రామ సర్పంచ్ రామటంకి శ్రీలత తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కొరకు పాటుపడుతుందని గత ప్రభుత్వం10 సంవత్సరాలలో పేదవాడికి కనీసం ఒక ఇల్లు కూడా కట్టించిన దాఖలాలు లేవని ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒకరికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్ కార్యదర్శి రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com